క్లుప్తంగా

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వృద్ధాశ్రమంలో దుప్పట్లు అందజేస్తున్న వీరయ్యచౌదరి

కరప: నకదురులోని జనావళి వృద్ధుల అనాథాశ్రమానికి చెందిన వృద్ధులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెర్ల వీరయ్యచౌదరి కుటుంబ సమేతంగా దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు భోజన వసతి కల్పించి, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

కనక మహాలక్ష్మికి ఘనంగా కుంభాభిషేకం



ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



అమ్మవారికి అభిషేకం చేస్తున్న భక్తులు

బోట్‌క్లబ్: నగరంలోని ద్వారకానగర్‌లో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారికి సోమవారం కుంభాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిగాయి. మహిళలు ఇంటి నుంచి నీళ్లు తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. భక్తులకు కోసం ఆలయ ఈఓ కృష్ణారెడ్డి ఏర్పాట్లు చేశారు.

కళ్లంలో ధాన్యం.. కళ్లల్లో దైన్యం

- వంట చేతికందే తరుణంలో తుపాను కలవరం
- ధాన్యం విక్రయాలకు రైతు సేవా కేంద్రాల వైపు చూడని రైతులు
- తేమ నిబంధనలతో ప్రైవేట్ వ్యాపారులకే మొగ్గు



కాకినాడ రూరల్ తిమ్మాపురం బైపాస్ రోడ్డులో ధాన్యపు రాశులు



సర్పవరంలో ధాన్యం ఆరబెడుతున్న రైతులు

కాకినాడ రూరల్: రైతన్నకు ఖరీఫ్ పరీక్షగా నిలిచింది. విత్తనాలు చల్లినప్పటి నుంచి పంట సాగు, మసూళ్ల వరకు అడుగడుగునా ఆందోళనకు గురిచేసింది. రైతన్నపై ప్రకృతి పగపట్టినట్టుగా వరుణుడు పరీక్షించాడు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి, చివరకు శ్రమే మినహా పైసా ఆదాయం లేని దుస్థితిని చవిచూస్తున్నాడు. వరికోతలు, పంట ఒబ్బిడి చేసుకునే తరుణంలో తుపాను రూపంలో వచ్చిన గండంతో రైతన్నకు భరోసా లేకుండా పోయింది, చాలా గ్రామాలలో రైతులు ధాన్యం కళ్లాల్లో ఉంచి దైన్యంగా ఎదురు చూస్తున్నారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాల వైపు రైతులు మొగ్గు చూపడం లేదు. మిల్లర్ల తరఫున గ్రామాలలో ఉంటే కమిషన్ ఏజెంట్లు, దళారులను ఆశ్రయిస్తున్నారు.

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 19,100 ఎకరాలలో వరి సాగు చేశారు. ఎంటీయూ 7029(స్వర్ణ) రకం వరి వంగడం 60 శాతం ఆయకట్టులో సాగు చేపట్టగా, పది శాతం బీపీటీ 5204, మరో పది శాతం ఎంటీయూ 1318 రకం, 20 శాతం ప్రైవేట్ వరి వంగడాలు సాగు చేశారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు రైతుల వద్దకెళ్లి రైతు సేవా కేంద్రాలకు ధాన్యం పంపాలని కోరుతున్నారు.

4,500 ఎకరాల్లో....

కాకినాడ రూరల్‌లో సుమారు 4,500 ఎకరాలలో వరిసాగు చేపట్టారు. ఇందులో సుమారు మూడు వేల ఎకరాలలో కోతలు పూర్తయ్యాయి. ఇంకా 1,500 ఎకరాలలో కోయాల్సి ఉంది. కోతలు పూర్తయిన పొలాల్లో 2 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకాలు జరిగాయి. కేవలం 500 మెట్రిక్ టన్నులు మాత్రమే రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసింది. మిగిలిన 1,500 మెట్రిక్ టన్నులు ధాన్యం బయట వ్యక్తులకు రైతులు విక్రయించారు. మరో వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యం కళ్లాల్లో ఉండిపోయింది. ప్రభుత్వ పరంగా రైతులకు మద్దతు ధర 75 కిలోల సాధారణ(కామన్) రకానికి రూ.1,725 చొప్పున, ఏ గ్రేడ్(సన్నాలు) రకానికి రూ.1,740 చెల్లిస్తోంది. రవాణా, కూలీ చార్జీలు అదనంగా ఇస్తున్నప్పటికీ, తేమ శాతం 17 వరకు అనుమతించడంతో రైతులు మొగ్గుచూపడం లేదు. ప్రైవేట్ వ్యక్తులు రూ.75 కిలోల బస్తాకు అన్నింటితో కలిసి



తుపానుపై రైతులతో మాట్లాడుతున్న అధికారులు

రూ.1,800 చెల్లిస్తుండడంతో వారినే ఆశ్రయిస్తున్నారు. రూరల్ మండలంలో తిమ్మాపురం, సర్పవరం, పండూరు, తమ్మవరం తదితర గ్రామాలలో రైతులు తమ పంటను ఒబ్బిడి చేసుకునే పనిలో ఉన్నారు. తుపాను భయంతో తిమ్మాపురం రైతులు జాతీయ రహదారి బైపాస్ పక్కనే రాశులుగా ఉంచి వేచి చూస్తున్నారు.

గిట్టుబాటుకు నిరీక్షణ

కరప మండలంలో 85 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి. సుమారు 15 వేల ఎకరాలలో వరి సాగు చేపట్టగా, ఇప్పటికి 12 వేల ఎకరాలలో వరి కోతలు పూర్తయ్యాయి. సుమారు 5 వేల ఎకరాలలో పంట ధాన్యపు రాశులుగా ఉండగా, కుప్పలుగా 500 ఎకరాలు, పనలుగా 100 హెక్టార్లలో పంట మడుల్లో ఉంది. మిల్లులకు పంపడానికి 540 మెట్రిక్ టన్నుల ధాన్యం సిద్ధంగా ఉండగా, 9,105 మెట్రిక్ టన్నుల ధాన్యం సురక్షితంగా ఉంది. రైతులు గిట్టుబాటు ధర కోసం నిరీక్షిస్తున్నారు.

గత ఏడాది రూ.2 వేలు వచ్చింది



సన్నాలు రకానికి గత ఏడాది 75 కేజీల బస్తాకు రూ.2 వేలకు పైబడి ధర పలికింది. ప్రభుత్వ మద్దతు ధరకంటే అధిక ధరకు బయట వ్యాపారులకు విక్రయించాం. తుపాను కారణంగా ఇప్పుడు బయట వ్యాపారులు రూ.1,800కు అడుగుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే ధర కంటే ఎక్కువ వస్తే ఇద్దామని ఎదురు చూస్తున్నాం. తుపాను ప్రభావంతో కళ్లాల్లోనే ధాన్యం ఉండడంతో కునుకు లేదు. ఈ ఖరీఫ్‌లో ఎకరాలకు రూ.30 వేల పెట్టుబడి పెట్టాం. మిగిలింది లేదు.

– కాటంశెట్టి దొరయ్య, కౌలు రైతు, తిమ్మాపురం

తక్కువ దిగుబడితో నష్టపోతున్నాం



ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడి అయింది. దిగుబడులు ఈ ఖరీఫ్‌లో ఆశాజనకంగా లేవు. అధిక వర్షాలు, తుపాన్ల కారణంగా నష్టపోయాం. ఎకరాకు రూ.13 వేల కౌలును ఖరీఫ్‌లో చెల్లించాలి, పెట్టుబడి పోగా చేతికి పైసా కూడా వచ్చే పరిస్థితి లేదు. ధాన్యం అమ్మకుండా రోడ్డు పక్కన ఆరబోశాం.

– మేడిది తమ్మిరాజు, కౌలు రైతు, తిమ్మాపురం

రైతులను ఇబ్బంది పెట్టవద్దు

బోట్‌క్లబ్: ధాన్యం కొనుగోళ్లలో రైతులను తేమ పేరుతో ఇబ్బందులుకు గురిచేయవద్దని బీజేపీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి యార్లగడ్డ రామ్‌కుమార్ అధికారులను కోరారు. కాకినాడలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం తుపాను కారణంగా తేమ శాతం ఎక్కువగా ఉన్నందున రైతులు నూర్పిళ్లు చేసినా, మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆ రాశులను రోడ్లపై వేసుకోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం తేమ శాతం చూడవద్దని చెప్పినా, కొందరు మిల్లర్లు తేమ శాతం బూచీగా చూపి బస్తాకు రూ.200 నుంచి రూ.350 వరకూ కోత విధిస్తున్నారన్నారు. ఈ విషయం అధికారులకు చెబితే ధాన్యం వెనక్కి తీసుకెళ్లాలని రైస్‌మిల్లు యజమానులు రైతులను బెదిరిస్తున్నారన్నారు. ఇటువంటి మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి, రోడ్లపై ఉన్న ధాన్యం వీలైనంత త్వరగా కొనుగోలు చేసి రైతులు ఆదుకోవాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రంభాల వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

దర్శనాల కోసం పోటెత్తిన భక్తులు



రమణయ్యపేటలో త్ర్యంబకేశ్వరస్వామికి రుద్రాక్షలతో ప్రత్యేక అలంకరణ



భానుగుడి భానులింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

బోట్‌క్లబ్: కార్తిక మాసంలో ఆఖరిరోజు పాడ్యమి సందర్భంగా సోమవారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక దేవాలయంవీధిలోని బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు కొడమంచిలి కార్తీక్ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్థానిక భానులింగేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున నుంచి భక్తులు దర్శనం కోసం క్యూలు కట్టారు. ఆలయంలోని రావిచెట్టు, జమ్మిచెట్టు, ఉసిరిచెట్టు వద్ద భక్తులు దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 3 వేల మంది భక్తులను అన్నదానం నిర్వహించారు. స్థానిక రామారావుపేట అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శించుకునేందుకు క్యూలు కట్టారు, అలాగే జగన్నాథపురం, సాంబమూర్తినగర్‌లోని శివాలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా పాడ్యమి దీపాలు

కాకినాడ రూరల్: ఆధ్యాత్మికతకు నెలవుగా నిలిచే శివ కేశవులకు ప్రీతికరమైన కార్తిక మాసం ముగిసింది. అమావాస్య అనంతరం కార్తికానికి ముగింపుగా పాడ్యమి దీపాలను భక్తులు సోమవారం తెల్లవారుజామున ఏర్పాటుచేశారు., ఆలయాల వద్ద, కోనేర్లు, కాల్వలు, నదులు, ఇళ్ల వద్ద నీటి పాత్రలలో దీపాలను జారవిడిచి, పోలి స్వర్గానికి వెళ్లినట్టుగా తమకు స్వర్గ ప్రాప్తి కలుగజేయాలని కోరుకున్నారు. పాడ్యమి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



దేవాలయం వీధిలోని భీమేశ్వరస్వామి ఆలయంలో శివలింగాలకు పూజలు చేస్తున్న భక్తులు

పని కోసం ఉపాధి కూలీల ధర్నా



కరపలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

కరప: మూడు వారాలుగా పని కల్పించాలని కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై ఉపాధి కూలీలు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదురుగా సోమవారం ఉపాధి కూలీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ, కరప ఫీల్డ్ అసిస్టెంట్ వాసంశెట్టి రాము ఉండగా అందరికీ సమానంగా పని కల్పించేవారని, ఆయన మానేయడంతో కొత్తగా వచ్చిన పేపకాయలపాలెం గ్రామానికి చెందిన ఒకరిని ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించారన్నారు. అప్పటి నుంచి ఆయన కరపలోని కొత్తపేట, మెరకవీధి, నీలయ్యతోట వీధులకు చెందిన ఉపాధి కూలీలకు పని చెప్పకుండా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని కూలీలు ఆరోపించారు. కూటమి నాయకులు కరప వారిని పక్కన పెట్టి తమ గ్రామానికి చెందిన వ్యక్తిని ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించుకున్నారన్నారు. కరపలో కూలీలకు పని కల్పించడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించి, తమకు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీవో జీవీ రమణకుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

కరప: నీటి సంఘాల ఎన్నికలను ఈ నెల 8వ తేదీన పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ నందిపాటి సత్యనారాయణ, ఇరిగేషన్ ఏఈ నాగభూషణం సిబ్బందిని ఆదేశించారు. కరప కాన్ఫరెన్స్‌హాలులో ఎన్నికల విధులపై సిబ్బందికి సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ఈ నెల 5వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని చెప్పారు. మండలంలో తొమ్మిది నీటి సంఘాలు ఉన్నాయన్నారు. ఎన్నికల అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికలను సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధి విధానాలు, అనుసరించాల్సిన చర్యలను ఎన్నికల సిబ్బందికి వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఓటర్లుగా నమోదైన రైతులు చేతులెత్తే విధానంలో అభ్యర్థులను ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు.

కంప్యూటర్ కోర్సులతో ఉపాధి అవకాశాలు

బాలాజీచెరువు: వీఎస్ లక్ష్మీ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం వరల్డ్ కంప్యూటర్ లిటరసీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ వి.సంధ్య హాజరయ్యారు. నేటి కాలంలో కంప్యూటర్ రంగం ప్రాధాన్యాన్ని వివరించారు. కంప్యూటర్ రంగంలో కొత్తగా వస్తున్న కోర్సులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్‌లో జేఎన్‌టీయూకే జట్టు ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మోహనరావు తదితరులు

బాలాజీచెరువు: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూకే అంతర్‌కళాశాలల టేబుల్ టెన్నిస్ పురుషుల పోటీల్లో జేఎన్‌టీయూకే జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకూ తమిళనాడు వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ నిర్వహించే యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థుల బృందాన్ని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో సోమవారం ప్రిన్సిపాల్ మోహనరావు, స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ శ్యామ్‌కుమార్ అభినందించారు.

ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత ప్రచారం చేయాలి



ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న సిబ్బంది

బాలాజీచెరువు: ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత ప్రచారం చేసి, దానివల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆదిత్య డిగ్రీ కళాశాల అకడమిక్ డైరక్టర్ బీఈవీఎల్ నాయుడు అన్నారు. కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, భూమిలో కరగడానికి వేలాది ఏళ్లు పట్టే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు తేజేశ్వరరావు, గౌరీప్రియ, వలంటీర్లు పాల్గొన్నారు.

'చందన'లో వార్షికోత్సవ వేడుకలు

50 శాతం వరకు డిస్కౌంట్ ఆఫర్లు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): అత్యాధునిక వస్త్రాలను నగరంలో తొలిసారిగా చందన బ్రదర్స్ వస్త్ర దుకాణం 27 ఏళ్ల క్రితమే ప్రజల ముందుకు తెచ్చినట్టు షోరూమ్ అధినేత అల్లక మల్లికార్జునరావు(మల్లిబాబు) సోమవారం విలేకర్లకు తెలిపారు. సంస్థ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఖాతాదారులు, ప్రజలు, అన్ని వర్గాల వారికి వివిధ రకాల డిజైన్లు, కంపెనీల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళలకు చుడీదార్లపై, పట్టు, ఫ్యాన్సీ చీరలపై 1ప్లస్1 ఆఫర్, అలాగే మెన్స్‌వేర్‌లో 1ప్లస్1తో పాటు, కొన్ని రకాల బ్రాండెడ్ కంపెనీ వస్త్రాలపై 10 నుంచి 50 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్టు వివరించారు. కిడ్స్‌వేర్‌లో కూడా 1ప్లస్1తో పాటు, రూ.వెయ్యి పైబడి కొనుగోలు చేసిన వారికి స్పాట్ గిఫ్టులు అందిస్తున్నామన్నారు. క్రిస్మస్, సంక్రాంతి పండగలను పురస్కరించుకుని కొత్త డిజైన్లను అందుబాటులోకి తెచ్చామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

అదనపు కమిషనర్ సుధాకర్



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్ సుధాకర్

కాకినాడ సిటీ: డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే అర్జీల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఎనిమిది మంది ఫోన్ చేసి సమస్యలను వివరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ సుధాకర్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ తదితర సమస్యలపై 36 అర్జీలను ప్రజలు అధికారులకు అందజేశారు. సమస్యలు పరిష్కరించి, అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సుధాకర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, కె.మనోహర్, కామేశ్వరరావు, శిరీష్, సత్యనారాయణ, సిరిల్, శైలజ తదితరులు పాల్గొన్నారు.